అభివృద్ధిలో లక్ష్యాలు సాధించాలి

విశాలాంధ్ర - కశింకోట: పంచాయతీలు అభివృద్ధితో లక్ష్యం సాధించాలని ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సమస్యలు గ్రామ స్థాయిలో గుర్తించి పనులు చేపట్టాలి అన్నారు. సచివాలయం సిబ్బంది ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పంచాయతీలు అభివృద్ధికి సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వి.వి.రవికుమార్, సర్పంచ్‌లు, వి.ఆర్.ఓ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు కామ్రేడ్ మాకిరెడ్డి రాజబాబు

సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర - గొలుగొండ: ఉద్యమ నేత కామ్రేడ్ మేక సూరిబాబు స్ఫూర్తితో యువజన రంగాల నుండి భారత కమ్యూనిస్టు పార్టీ జెండా పట్టుకుని అనేక భూ పోరాటాలు, ప్రజా సమస్యలపైన పోరాటాలు చేసిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ మాకిరెడ్డి రాజబాబు అని సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. బుధవారం చోద్యం జంక్షన్లో మాకిరెడ్డి రాజబాబు స్థూపం వద్ద 26వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, మేధావులు ఆలోచనతో రానున్న రోజుల్లో కేంద్రంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ సంపద అప్పులు ఊబిలో పెట్టి జిమిలి ఎన్నికల వల్ల దేశ ప్రజలందరికీ ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు. బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్పొరేట్ సంస్థలకు చేయూతనివ్వడం తప్ప ప్రభుత్వ రంగ సంస్థలు పరిశ్రమలు పెట్టి వాటిని కాపాడాలని ఉద్దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏమాత్రం లేదని విమర్శించారు. మతాలపైన కులాలపైన రాజకీయాలు, చిచ్చులు పెట్టడమే లక్ష్యంగా చేసుకొని పదవులు పొందుతున్నారన్నారు. తప్పితే అధికారంలో ఉన్నామని ప్రశ్నించే వాళ్ళపై కేసులు బనాయించడం తప్ప మరి ఏ ఆలోచన లేదని అన్నారు. దేశంలో ఇదే రకంగా కొనసాగితే ఎర్రజెండా పక్షాన దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు, మేక సత్యనారాయణ, శివలంక కొండలరావు, జి.రాధాకృష్ణ, మేక భాస్కరరావు, ఇరవాడ దేముడు, నానాజీ, కొయ్యూరు జడ్పీటిసి వార నూకరాజు, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ (బాబ్జి), పోతల సత్యనారాయణ, మాకిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కృషి: స్పీకర్

విశాలాంధ్ర - నర్సీపట్నం : నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు పాల్గొన్నారు. 150 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా విస్తరించేందుకు కమిటీ నిర్ణయం తీసుకుంది. అందుకు అనుమతులు కొరకు కృషి చేస్తానని స్పీకర్ తెలిపారు. ప్రతి నెల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. గత ఐదు సంవత్సరాల్లో ప్రైవేట్ హాస్పిటల్లకు రోగులను రిఫర్ చేసిన వివరాలు ఎందుకు రిఫర్ చేయవలసి వచ్చిందో కారణాలతో సమర్పించాలని స్పీకర్ ఆదేశించారు. కొత్తగా కట్టిన భవనానికి సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు కమిటీ నిర్ణయం తీసుకుంది. శానిటేషన్, రోగుల భోజనంలో మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్లకు ఉన్న క్వార్టర్స్ భవనాలను మరమ్మతులు చేసి వాడుకలోకి తీసుకురావాలని, ఇందుకు రూ.15 లక్షల నిధుల కేటాయింపునకు తోడ్పాటు చేస్తానని స్పీకర్ తెలిపారు. సమావేశంలో డి.సి.హెచ్.ఎస్. శ్రీనివాస్, ఆర్‌డిఓ వి.వి. రమణ, మునిసిపల్ కమిషనర్ జె. సురేంద్ర, సూపరింటెండెంట్ డాక్టర్ సుధాశారద, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

విశాలాంధ్ర - సబ్బవరం: గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు తహశీల్దార్ బి.చిన్నికృష్ణ చెప్పారు. మండల ంలోని అంతకాపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన అన్ని సమస్యలు నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామంలో 2237 ఖాతాలు ఉండగా 3115.75 ఎకరాల భూమి ఉందన్నారు. ఇందులో ప్రభుత్వ భూమి 1148.63 ఎకరాలు, జిరాయితీ 1967.12 ఎకరాలు ఉందన్నారు. ఈ సదస్సులో రైతుల నుంచి 24 అర్జీలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, ఉప సర్పంచ్ గొర్లి అప్పారావు, మాజీ సర్పంచ్ సబ్బవరపు దేముడుబాబు, మాజీ సర్పంచ్ రొంగలి దేముడుబాబు, సబ్బవరపు నరసింహమూర్తి, భోకం శ్రీనివాస్, సబ్బవరపు రమణ, పల్లా రమణ, ఏ.డి సర్వే ఎస్ గోపాల్ రాజ్, సర్వేయర్, రీ సర్వే డీటీ గణపతిరావు, సర్వేయర్ ఎల్.అప్పారావు, వీఆర్వోలు రుక్మిణి, నూకరత్నం, సర్వేయర్లు లోకేష్, రాంబాబు, వీఆర్ఏ నీటిపల్లి గంగాధర్ పాల్గొన్నారు.

కోటవురట్ల: గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం చేయనున్నట్టు తహశీల్దార్ తిరుమలబాబు అన్నారు. బుధవారం టి.జగ్గంపేట గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుండి భూ సమస్యలపై పలు అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ సదస్సుల ప్రాముఖ్యతని ప్రజలకు వివరించారు. భూ సమస్యల పరిష్కార వేదికైనా రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ భూ సమస్యలకు సంబంధించిన 16 దరఖాస్తులు వచ్చాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఊర్ధవరావు, సర్వేయర్ శ్రీనివాసరావు, సర్పంచ్ గొల్లి రమణ, టీడీపీ నాయకులు కొండబాబు, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: మండలంలోని చిన్న ఉప్పలం రెవెన్యూ గ్రామ పరిధిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. బుధవారం తహశీల్దార్ జె.రమేష్ బాబు అధ్యక్షతన చిన్న ఉప్పలం గ్రామంలో జరిగిన సదస్సులో పలువురు రైతులు తమ సమస్యలను వివరించారు. సుమారు 56 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడితో అయ్యప్ప దర్శనానికి ఎంవీఆర్

విశాలాంధ్ర - అనకాపల్లి: అయ్యప్ప మాలధారణ ఆధ్యాత్మికం, ఆరోగ్యదాయకం అని ప్రముఖ పారిశ్రామిక వేత్త, సామాజిక సేవా తత్పరులు ముత్యాల వెంకటేశ్వర రావు (ఎంవిఆర్) పేర్కొన్నారు. బుధవారం తెల్లవారుజామున పట్టణంలో నర్సింగ రావుపేటలోని నివాసం వద్ద అయ్యప్ప స్వామి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఆర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి నామస్మరణం అకుంఠిత దీక్ష, అంతులేని ఆత్మవిశ్వాసంతో సన్నిధానానికి చేరుకొని స్వామిని దర్శించడమే అయ్యప్ప దీక్షలోని ఆంతర్యం అని తెలిపారు. 41 రోజుల పాటు కఠోర నియమాలు పాటిస్తూ నిష్ఠగా పూజాది కార్యక్రమాలు ఆచరించే భక్తులకు పవిత్రమైన రోజులని ఎంవీఆర్ చెప్పారు. అనంతరం ఎంవిఆర్ శిరస్సున ఇరుముడి ధరించి శబరిమల యాత్రకు బయలు దేరారు. ఈ సందర్భంగా ఎంవిఆర్‌కు అతని తల్లిదండ్రులు, భార్య, కుమారులు రాజేష్, సతీష్, కోడలు, ఇతర కుటుంబ సభ్యులు, బంధువులు, ఎంవిఆర్ సేవాసంఘం, ఎంవిఆర్ యూత్ సభ్యులతో పాటు అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

హోంమంత్రి అనితను కలిసిన చించలపు రామారావు

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఇటీవల జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో ముతా కాలువ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన చించలపు రామారావు, హోంమంత్రి వంగలపూడి అనితను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్, చిక్కాల శ్రీను, గోసల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.
25

ఘనంగా గెడ్డం బుజ్జి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, జీసిఆర్ ఫౌండేషన్ అధినేత గెడ్డం బుజ్జి జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామమైన మండలంలోని గుంటపల్లి గ్రామంలో ఆయన ఇంటి వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి విచ్చేసిన పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గజ మాలలు, పుష్పగుచ్చాలు, శాలువాలతో గెడ్డం బుజ్జిని ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గెడ్డం బుజ్జి అభిమానులు రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన అభిమానులకు గెడ్డం బుజ్జి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, తోట నగేష్, పెదిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్, గెడ్డం కన్నబాబు, గెడ్డం చైతన్య, గెడ్డం ఆకాష్, కురందాసు శివ, గొర్ల లక్ష్మీనారాయణ, ఈగల సూర్యనారాయణ, పల్లి దుర్గారావు, ఆచంట దొర, కట్టా శ్రీను, గీసాల పద్మావతి, కోలా శ్రీనివాస్, లోవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మామిడి పంట బీమా పథకం ప్రీమియం గడువు పెంపు

జిల్లా ఉద్యానశాఖాధికారి జి.ప్రభాకరరావు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: వాతావరణ ఆధారిత పంటల బీమాకు సంబంధించి మామిడి తోటలకు బీమా చేసుకొనుటకు ఈనెల 31 వరకు గడువు పొడిగించినట్లు జిల్లా ఉద్యానశాఖాధికారి జి.ప్రభాకరరావు తెలిపారు. ప్రీమియం చెల్లింపు వలన 2024-25 రబీ సీజన్‌కు బీమా వర్తిస్తుందని చెప్పారు. జిల్లాలో ఇ - పంటలో నమోదు చేయుంచుకున్న రైతులందరూ 2024-25 సంవత్సరం పంటకు బీమా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించుటకు అర్హులని ఆయన పేర్కొన్నారు. దీనిని గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకుల వద్ద తీసుకున్న పంట నమోదు పత్రం, ఆధార్ కార్డు కాపీ, బ్యాంకు అకౌంట్ కాపీ, 1బి/పట్టాదారు పాస్ పుస్తకం కాపీతో సహా ఇన్సూరెన్స్ ప్రీమియం మామిడిపంటకు ఎకరానికి 2200 రూపాయలు చొప్పున ఈనెల 31వ తేదీలోగా దగ్గరలో ఉన్న మీ-సేవా కేంద్రంలో ప్రీమియం చెల్లించాలన్నారు. మామిడి పంటకు బీమా పరిహారం రైతులకు వర్తించుటకు 2024 డిసెంబరు 15వ తేది నుండి 2025 మే 31 మధ్య కాలంలో అకాల లేదా అధిక వర్షపాతం, గాలిలో తేమశాతం, వాతావరణం వ్యత్యాసం అధిక గాలివేగంకు సంబంధించిన పరిమాణాలను పరిగణనలోకి తీసుకొని మామిడి పంటకు నష్టం వాటిల్లితే ఎకరానికి గరిష్టంగా 44,000 రూపాయలు రైతు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు.

హోంమంత్రి అనితను కలిసిన...

చైర్మన్ ప్రగడని కలిసిన గుడేల, అగ్గాల

విశాలంధ్ర - అచ్యుతాపురం: రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ప్రగఢ నాగేశ్వరరావును గోరికవాని గెడ్డ సాగునీటి సంఘం ప్రెసిడెంట్ గుడేల కనకారావు, బీజేపీ రాష్ట్ర సైనిక్ సెల్ కో కన్వీనర్ అగ్గాల హనుమంతరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన గుడేల కనకారావుని ప్రగఢ నాగేశ్వరరావు శాలువాతో సన్మానించి అభినందించారు. రానున్న రోజుల్లో రైతులు కోసం పాటుపడాలని, కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకి వివరించాలన్నారు.

ఏక సభ్య కమిషన్‌కు దళిత సంఘాల వినతి

విశాలాంధ్ర-దేవరాపల్లి: వర్గీకరణ తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, కమిషన్ ఏర్పాటుకు చట్టబద్ధత లేదని రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్‌కు దళిత సంఘాలు అభ్యంతరం తెలిపాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిషన్ బుధవారం విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో దళిత సంఘాల నుంచి వినతి పత్రాలను స్వీకరించింది. ఈ సందర్భంగా మండల అంబేద్కర్ ఆశయ సాధన సమితి నాయకులు కాటపల్లి అప్పారావు, కార్లి సాయి సుందరరావు, పతివాడ నాగభూషణం, మాల మహానాడు ఉత్తరాంధ్ర నాయకులు గొల్ల ఈశ్వరరావు, ఎల్ల రాంబాబు, రిట్టపల్లి పెంటయ్య, వెలమర విష్ణు తదితరులు వర్గీకరణ తీర్పు అంశాలపై రాజ్యాంగపరమైన అభ్యంతరాలను కమిషన్‌కు రాతపూర్వకంగా వినతి పత్రాన్ని అందించారు. వర్గీకరణకు అనుమతినిస్తూ ఆగస్టులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341కి విరుద్ధమని ఆ వినతిలో పేర్కొన్నట్లు దళిత నాయకులు కాటపల్లి అప్పారావు తెలిపారు.

రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్: తుపాను కారణంగా అనకాపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో వరి సాగుచేసిన రైతులు రాబోవు రెండు మూడు రోజుల్లో వరి కోతలు వాయిదా వేసుకోవాల్సిందిగా తెలిపారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత స్థలంలో ఎత్తయిన ప్రదేశంలో ఉండేలా చూసుకోవాలని, కోసిన పంటపై టార్పాలిన్ కప్పి వర్షపు నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకొని పంట నాణ్యత కాపాడాలన్నారు. కోతలు కోసి కళ్ళాల్లో ఉన్న ధాన్యం రక్షణకు ఇప్పటికీ 600 టార్పాలిన్లను అవసరమైన రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. వర్షాలకు ధాన్యం తడవకుండా కప్పేందుకు ఇంకా అవసరమైన టార్పాలిన్‌లు కొనుగోలు చేసి అందించబడు తుందన్నారు. పంటల రక్షణకు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. వర్షాలు కారణంగా ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా జిల్లా కంట్రోల్ రూమ్ నెంటర్లు 8008901584, 9492821030కి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించి జిల్లాలో డిశంబరు 9వ తేదీ నుండి 72 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయడం జరిగిందని, ఇందులో ముందుగా దేవరపల్లి, మాడుగుల, చోడవరం, రావికమతం మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని తెలిపారు. మరికొన్ని మండలాల్లో కసింకోట, రాంబిల్లి, ఎలమంచిలి ఇప్పుడిప్పుడు కోతలు మొదలుపెట్టారని, జిల్లాలో ఇప్పటివరకు 406.16 మెట్రిక్ టన్నులు ధాన్యం 124 మంది రైతుల దగ్గర కొనుగోలు చేయడం జరిగిందని, 117 మంది రైతుల ఖాతాలో 87లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కే.కోటపాడు: నర్సీపట్నంలో ఈనెల 20, 21, 22 తేదీలలో జరిగే సీపీఎం జిల్లా 24వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి రంగలి ముత్యాల నాయుడు, ప్రజా సంఘాల కన్వీనర్ ఎర్ర దేవుడు కోరారు. ఈ మేరకు మండలంలోని ఆనందపురం సెంటర్లో బుధవారం ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లతో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలలో ప్రజా సమస్యలపై చర్చించబడతాయన్నారు. ఈ సమావేశాల ముగింపు రోజున బహిరంగ సభ నిర్వహించబడుతుందన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సదస్సు

విశాలాంధ్ర - యస్.రాయవరం: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు స్థానికీకరణపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.శ్రీరామనాధం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీలు స్వయం అభివృద్ధి లక్ష్యాలు ప్రణాళిక సిద్ధం చేసుకుంటే గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వాలు ఇచ్చే పథకాలు ద్వారా ఎంత మేర అభివృద్ధి చెందుతారో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, మండల పరిషత్ ఏఈ దుర్గా శంకర్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని వెంకటనగరం గ్రామానికి చెందిన మెరుగు మణికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి 2 లక్షల 55 వేల 563 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, బొంది కాశీ విశ్వనాథ్, చిక్కాల శ్రీను, వల్లా విలియం కేరి, దువ్వ శ్రీనివాస్, వంకా శివ, వంకా హరి తదితరులు పాల్గొన్నారు.

ఐదు లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో గల దేవరాపల్లి మండలం బేతపూడి గ్రామ శివారు ప్రాంతంలో బుధవారం అక్రమంగా తరలిస్తున్న ఐదు లీటర్ల నాటుసారాతో వ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.పాపు నాయుడు ఆధ్వర్యంలో సబ్ ఇన్‌స్పెక్టర్ కె.హనుమంతు, సిబ్బందితో కలిసి నాటుసారాపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో అక్రమంగా తరలిస్తున్న 05 లీటర్ల సారాతో బేతపూడి గ్రామానికి చెందిన ఉగ్గిన అచ్చిబాబు అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలియజేశారు.

పారదర్శక పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాంబిల్లి: పారదర్శక పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన రాంబిల్లిలో మాహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక సామాజిక తనిఖీ-ప్రజావేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గత ప్రభుత్వంలో అనేక తప్పులు జరిగాయని, ఆ తప్పులన్నీ సరిదిద్ది నూతన ఒరవడికకు శ్రీకారం చుట్టాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు కలిసి చేపడుతున్న పారదర్శకమైన పాలనకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ అన్నపూర్ణ, ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, టిడిపి, జనసేన మండల పార్టీల అధ్యక్షులు వి.దిన్ బాబు, పప్పల నూకన్న దొర, నాయకులు ప్రసాద్, సత్యనారా యణ, గిరి, సన్యాసిరావు, సంతోష్, భాను, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - వి.మాడుగుల: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం బాధితులకు పంపిణీ చేశారు. షేక్ సుల్తాన్ అనే వ్యక్తికి రూ.3లక్షల 37వేల 779లు, వంటర్లపాలెంకు చెందిన బీ.రమేష్‌కు రూ.98, 600ల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అద్దిపల్లి జగ్గారావు, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు, టౌన్ పార్ట్ అధ్యక్షుడు రంజిత్ వర్మ, నియోజవర్గం మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్, కింతలి టీడిపి గ్రామ శాఖ అధ్యక్షులు మజ్జి బాబ్జి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు శివాజీ, ప్రధాన కార్యదర్శి అచ్యుతరావు, టిడిపి జనసేన కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డయేరియా కట్టడికి చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - పరవాడ: భరణికం గ్రామంలో డయేరియా అదుపు చేయడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు కోరారు. డయేరియా భారిన పడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న వ్యక్తులను బుధవారం వారు పరామర్శించారు. అనంతరం భరణికంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. డయేరియాకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సమీపంలోని మొల్లోదు గెడ్డలో రాంకీ యాజమాన్యం విడిచిపెడుతున్న రసాయన వ్యర్ధ జలాలతో ఈ ప్రాంతం అంతా కలుషితమైందని అన్నారు. ఈ కాలుష్యంతో భూగర్భ జలాల నాశనమై పక్కనే ఉన్న భరణికం గ్రామ ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు కూడా మొల్లోదు గెడ్డ రసాయన వ్యర్థ జలాలతో నిండి ఉన్నట్లు నివేదిక ఇచ్చారని చెప్పారు. ఈ నివేధిక ఆధారంగా రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని భరణికం, పరవాడ, తానం, తాడి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు గాలి, నేల, నీరు కాలుష్యం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామంలో డయేరియాకి గురైన వారికి మెరుగైన వైద్య సాయం చేయడంతో పాటు గ్రామంలో జిల్లా మెడికల్ టీం తో వైద్య శిబిరం నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

20న జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు పర్యటన

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్: జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు పీపీ వావా జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. డిశంబరు 19వ తేదీ రాత్రి అనకాపల్లి చేరుకొంటారని, డిశంబరు 20వ తేది శుక్రవారం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో మద్యాహ్నం 12.00 గంటలకు మునిసిపల్ అధికారులతోను, అనంతరం జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు, సఫాయి కర్మచారుల సంఘ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం విశాఖపట్నం జిల్లా పర్యటనకు వెళతారని తెలిపారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

విశాలాంధ్ర-చోడవరం : ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు న్యూ ఇయర్ గిఫ్ట్ సిద్ధం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు మధ్యాహ్న భోజనం అమలుపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జనవరి 1వ తేదీ నుంచి మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది. ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశా నిర్దేశం చెసినట్లు తెలుస్తోంది. దీని ద్వారా దాదాపు 1.20 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందనుంది. రేపు జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదం లభించే అవకాశం ఉంది. మార్చి 1 నుంచి 19 వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు. మార్చి 3 నుంచి 20 వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు.

సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-సబ్బవరం: ఈ నెల 20,21,22 తేదీలలో నర్సీపట్నంలో జరగనున్న అనకాపల్లి జిల్లా సి.పి.ఎం మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు బి. ప్రభావతి కోరారు. ఈ మేరకు మండలం లో బుధవారం నిధుల సేకరణ కార్యక్రమం లో పాల్గొని మండల కేంద్రంలో వాణిజ్య షాపులకు వెళ్లి నిధులను సేకరించారు. జిల్లా సిపిఎం మహాసభలు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల సిపిఎం కార్యదర్శి ఉప్పాడ సత్యవతి, కె. కోటేశ్వరరావు, పి. కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.

21న 8 గంటలు పగలు...
16 గంటల పాటు రాత్రి!
డిసెంబర్ నెలలో అరుదైన ఘటన ...

విశాలాంధ్ర-చోడవరం: ఈ నెలలో నెలలో అరుదైన ఘటన జరగబోతుందని పండితులు శాస్త్రవేత్తలు బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 21న సుదీర్ఘమైన రాత్రి దాదాపు 16 గంటల పాటు రాత్రి సమయం, మిగిలిన 8 గంటల పాటు పగలు ఉండనుంది. సాధారణంగా ఇలా జరగడాన్ని శీతాకాలపు అయనాంతం అని పిలుస్తారన్నారు. అయితే అయనాంతం ఏర్పడిన రోజున భూమి ఉత్తరార్థగోళం సూర్యునికి ఎక్కువ దూరం వెళుతుంది. ఆ సమయంలో చంద్రకాంతి భూమిపై చాలా సమయం ఉంటుందని తెలిపారు. ఇది శీతాకాలంలో ఏర్పడుతున్నందున దీనిని శీతాకాలపు అయనాంతం అని పిలుస్తారని తెలియజేశారు.

ముగిసిన సచివాలయ సిబ్బంది శిక్షణ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 17,18 తేదీలలో నిర్వహించిన సచివాలయ సిబ్బంది శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో పి పద్మజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ సమీకృత అభివృద్ధి పై సచివాలయ సిబ్బందికి, వీఆర్వోలకు,కార్యదర్శులకు శిక్షణ తరగతులు అందించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ సమీకృత అభివృద్ధి, పచ్చదనం పరిశుభ్రత,ఆహార భద్రత, పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరా నిర్వహణ పలు అంశాలపై గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పలు శాఖల మండల అధికారులు సిబ్బందికి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి చైతన్య పలు శాఖల అధికారులు, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పులను సరిదిద్ద లేనప్పుడు ...
రెవెన్యూ సదస్సులు ఎందుకు ?

విశాలంధ్ర-అచ్యుతాపురం : గతంలో చేసిన తప్పులను సరిదిద్ద లేనప్పుడు సదస్సులు ఎందుకని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రీ అప్పారావు అన్నారు. మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు . గత రెవెన్యూ సదస్సులో పెట్టిన దరఖాస్తులు ఒకటీ పరిష్కారం చేయలేదని , తమ కుటుంబాన్నివి ఏడు సమస్యలు తీసుకెళ్తే ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఐదు ఎకరాల దగ్గర 35 సెంట్లు భూమి తగ్గిందని వేరొకరు భూమి నాకిచ్చి నా భూమి వేరొకరికి ఇచ్చారన్నారు . జగనన్న సర్వేలో ఇచ్చిన పాత పుస్తకాలు రద్దుచేసి కొత్త పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . గత సదస్సులో ఇచ్చిన డిమాండ్స్ అన్ని ఈ సదస్సులో కూడా రికార్డ్ చేయాలని కోరారు

భవిత కేంద్రాన్ని సందర్శించిన ఎన్టీపీసీ సెంట్రల్ టీమ్

విశాలాంధ్ర-పరవాడ: పరవాడ భవిత కేంద్రాన్ని ఎన్టీపీసీ సెంట్రల్ టీమ్ బుధవారం సందర్శించింది. టీమ్ సభ్యులు వినీత్ శర్మ, కె. ఛాంపియన్, పంకజ్ మిట్టల్, సింహాద్రి ఎన్టీపీసీ సిఎస్ఆర్ టీమ్ కె.ప్రకాశరావుతో పాటు అసెస్సర్, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ శివ ప్రతాప్ సింగ్ తదితరులు దివ్యాంగుల విద్యా ప్రమాణాలు, వారి కార్యక్రమాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర శిక్ష వారు అందిస్తున్న కార్యక్రమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరవాడ భవిత భవనాన్ని నిర్మించుటలో భాగస్వామ్యం అయినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ టీమ్ సభ్యులకు దివ్యాంగుల తల్లిదండ్రులు వారి యొక్క అభిప్రాయాలు తెలిపారు. ఇందులో భాగంగా దివ్యాంగులకు రగ్గులు పంపిణీ చేశారు. దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులకు షేక్ బీబీ భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, ఎంఈఓ సాయి శైలజ, భవిత ఉపాధ్యాయులు టి.కుమారి, జి. శ్రీనివాసరావు, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

పోలీస్ శాఖ పై నమ్మకం కలిగేలా సేవలు అందించాలి

నెలవారీ నేర సమీక్షాలో ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో- అనకాపల్లి: మహిళలు, చిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం జరిగిన నెలవారీ నేర సమీక్షా సమావేశం ముందుగా దర్యాప్తు లో ఉన్న సాధారణ, తీవ్రమైన ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు, 174 సి.ఆర్.పి.సి. / 194 బి. ఎన్. ఎస్. ఎస్. కేసులు, గంజాయి , మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చెయ్యాలని పలు సూచనలు చేశారు. మిస్సింగ్ కేసుల చేధన,రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలు, చోరీలు, మత్తు పదార్థాల నివారణపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజా ఫిర్యాదులు వేదిక కు వచ్చే పిటిషన్లను అధిక ప్రాధాన్యతతో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పరిష్కరించాలని ఆదేశించారు. రౌడీ షీటర్ అందరి పైన, ప్రత్యేక నిఘా ఉంచి, తరచూ వారికి కౌన్సిలింగ్ ఇస్తూ నేర ప్రవృత్తికి దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సందర్శనలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే, ఇతర రోడ్డు మార్గాల్లో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, ఎన్ఫోర్స్మెంట్ కేసులు ఎక్కువ నమోదు చేయాలన్నారు. ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి. ప్రధాన కూడళ్ళు, వ్యాపార సముదాయాల వద్ద తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై ప్రత్యేక దృష్టి సారించాలి. విజబుల్ పోలీసింగ్, డ్రంక్%డ% డ్రైవ్, ఈవ్ టీజింగ్, బహిరంగ మద్యపానంపై దృష్టి పెడితే దాదాపు నేరాలు నియంత్రించవచ్చు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని ఆ కార్యాచరణ ప్రకారం జిల్లాని గంజాయి రహిత జిల్లాగా మార్చుదానికి అందరూ కృషి చేయాలని సూచించారు. గంజాయి కేసులకు సంబంధించి ఫార్వర్డ్ లింక్ , బ్యాక్ వార్డ్ లింకు కనుగొని ముద్దాయిలను అరెస్ట్ చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న ఎన్ డి పి ఎస్ కేసులలో విచారణ వేగవంతం చేయడానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేశారు. సైబర్ క్రైమ్ నివారణకు చర్యలు తీసుకోవాలని పెండింగ్లో ఉన్న సైబర్ క్రైమ్ కేసుల విచారణను త్వరిత గతిన చేయాలని చెప్పారు.అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు అధికారులు నేరస్తులను గుర్తించి అరెస్టు చేయాలి. సైబర్ క్రైమ్ గురించి ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. విచారణ ఇంకా పూర్తికాని కేసులలో విచారణను వేగవంతం చేయాలని, ఛార్జ్ షీట్ త్వరితగతిన వేసి కోర్టు అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన ట్రైల్స్ కి వచ్చేలా చేయాలని అధికారులకు ప్రత్యేకంగా సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా వారి సమస్యలను తెలుసుకుని అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ప్రతిభ కనబరిచిన 30 మంది అధికారులు , సిబ్బందికి ప్రశంసా పత్రాలు, నగదు చెక్కులతో ఎస్పీ సత్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం దేవ ప్రసాద్ , శ్రీ ఎల్ మోహన్ రావు ,అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం శ్రావణి , పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ శ్రీనువాసులు , ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇనస్పెక్టర్ లు లక్ష్మణమూర్తి, బాలసూర్యా రావు ,రమేష్ , గఫూర్,టి లక్ష్మి . టి కళ్యాణి ఎస్సైలు ప్రసాద రావు , బి సురేష్ బాబు ,డి వెంకన్న మరియు జిల్లాలోని ఇతర సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

జడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు

విశాలాంధ్ర గొలుగొండ: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ నెల 21న మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గొలుగొండలో రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్ను పార్టీ నాయకులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి గిరిబాబు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం జగన్మోహన్ రెడ్డి పై అభిమానాన్ని చాటుకునేందుకే కాకుండా అత్యవసరంగా రక్తం అవసరమైన వారికి సేవ చేసేందుకు కూడా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు గత పది సంవత్సరాలుగా గ్రామాల్లో ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వద్ద కూపన్లు తీసుకొని ఉపయోగించుకునే వారిమని గుర్తు చేశారు. దానిలో భాగంగానే ఈ నెల 21న జరిగే రక్తదాన శిబిరాన్ని కూడా జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు

లంకెలపాలెంలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణం

- తెరచాటున జోరుగా సాగుతున్న పనులు

- ఆమ్యామ్యాల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు

విశాలాంధ్ర-వరవాడ; జీవీఎంసీ 85 వార్డు పరిధి లంకెలపాలెంలో అనధికార నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. కొందరు అడ్డగోలుగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారు. ప్రస్తుతం జాతీయ రహదారిని అనుకొని రెడ్ చెర్రీ ఎదురుగా ఓ అనధికార నిర్మాణం జరుగుతోంది. టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా పట్టించుకోలేదు. దీంతో నిర్మాణ దారులు దర్జాగా అక్రమాన్ని కొనసాగిస్తున్నారు. నెల రోజుల క్రితం పిర్యాదుల నేపద్యంలో అప్పటి సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ షర్మిల ఈ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అప్పటి నుంచి గుప్‌చుప్‌గా ఉన్న భవన నిర్మాణ దారులు ఉన్నట్టుండి వారం పదిరోజులుగా పనులు కొనసాగిస్తున్నారు. పైగా లోపల జరిగే పనులు బయటకు కనిపించకుండా షెట్టర్లు దించి ప్లాస్టింగ్, ఫర్నేచర్ పనులు చకచకా జరుపుతున్నారు. మొత్తంగా తెరచాటున యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగుతున్నాయి. జాతీయ రహదారి పక్కనే ఈ తతాంగం జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. పలు పిర్యాదులున్నప్పటికీ ఇటు సచివాలయ సెక్రెటరీ నుంచి అటు టౌన్ ప్లానింగ్ అధికారుల వరకు ఎవరూ స్పంధించలేదు. ఆమ్యామ్యాల కారణంగానే జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు ఏమాత్రం కనిపించలేదు. నెల రోజుల క్రితం అడ్డుకున్న అధికారులే ఈ అక్రమ నిర్మాణంపై స్పంధించకపోవడం భారీగానే చేతులు మారినట్లు విమర్శలు ఉన్నాయి.ప్లానింగ్ ఉన్నతాధికారులు స్పందించి ఈ అనధికార నిర్మాణాంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-సబ్బవరం: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు డా. బి. ఆర్. అంబేద్కర్ జాతీయ సేవా రత్న,అనకాపల్లి జిల్లా ఎం ఆర్ పి ఎస్ మాజీ అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ లో బాగంగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ సామాజికవర్గం వారికి మరియు 59 ఉప కులాలు వారికి %రాదీజణ% లుగా విభజించే విధంగా వర్గీకరణ జరగాలని కోరుకుంటూ విశాఖపట్నం కలక్టర్ ఆఫీసు నందు ఆంధ్రప్రదేశ్ ఎస్ సి రిజర్వేషన్ ల వర్గీకరణ ఏక కమిటి సభ్యులైన గౌ " రాజీవ్ రంజన్ మిశ్రా (ఐ ఎ ఎస్, రిటైర్డ్) వారిని కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం వాటా దక్కేలా రిజర్వేషన్లు వర్గీకరణ చేయాలని,ఎస్ సి రిజర్వేషన్లు వర్గీకరణ అమలు అయ్యే వరకు ఎలాంటి నియామకాలు గాని, నూతనంగా నోటిఫికేషన్ గాని ఇవ్వరాదని,ఎస్ సి లను ఎ బి సి డి లు గా ఎంపిక చేసే విధంగా సరైన డేటా ను సేకరించవలసినదిగా కోరుచున్నాము.అలాగే 2024 ఆగస్టు 1వ తేదీన ఎస్ సి రిజర్వేషన్లు వర్గీకరణ డిమాండ్ న్యాయమైనది అని సమర్థిస్తూ గౌ " శ్రీ జస్టిస్ చంద్ర చూడ్ ఆధ్వర్యంలో సుప్రీమ్ కోర్టు ఏడుగురు తో కూడిన దర్మాసనము తీర్పు ఇవ్వడము జరిగింది.సదరు తీర్పును స్వాగతిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులైన " నారా చంద్రబాబు నాయుడు కి తమ ద్వారా రిజర్వేషన్ వర్గీకరణ జరగాలని కోరుకుంటు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుసూరి ఘాటీలు, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్త శ్రీనివాస్,మంజెటి రాజబాబు, మారేడుబూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హాస్పటల్ అభివృద్ధికి కృషి చేస్తా..

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఉల్లింగల

కశింకోట-అనకాపల్లి : ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్ అన్నారు. బుధవారం రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలో తాళ్లపాలెం గ్రామంలో మండల టీడీపి నాయకులు, కార్యకర్తలు రమేష్ ను సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..తనపై ఉన్న నమ్మకంతో ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి భీమరశెట్టి రాంకీ, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గా అవకాశం కల్పించి నందుకు వారి ఆశయాలు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు పాటుపడుతానన్నారు. ఈ ఆసుపత్రికి చుట్టూ జాతీయ రహదారులతో పాటు ప్రధాన రైల్వే జంక్షన ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను అధికంగా ఇక్కడికే తీసుకొస్తారన్నారు. కనుక వారికి ఎమెర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఆసుపత్రి రోగులతో పాటు వారితో వచ్చే సహాయకులకు సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు , ఉగ్గిని రమణమూర్తి,, పొన్నగంటి అప్పారావు, , సిదిరెడ్డి శ్రీనివాసరావు,సిదిరెడ్డి సూర్యనారాయణ, నైనంశెట్టి రమణరావు, ద్వారపు రెడ్డి విజయ్ రామచంద్ర, బుదిరెడ్డి గంగయ్య, మజ్జి నిరంజన్ కుమార్, మళ్ళ బాబు,తీర్రి చిరంజీవి, రెడ్డి సూర్యనారాయణ,ఈశ్వరరావు,షేక్ దర్గా,బలిజ మునలి నాయుడు, కర్రి గోవింద తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టి రిజర్వేషన్ల వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఏకసభ్య కమిషన్ కు వినతి పత్రం

విశాలాంధ్ర-పాయకరావుపేట: ఎస్సీ, ఎస్టి రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన క్రిమిలేయర్ తీర్పు రద్దు చేయాలని పెదపాటి మేఘరంజన్ ఆధ్వర్యంలో పలువురు విశాఖపట్నం వచ్చిన ఏక సభ్య కమిషన్ ప్రతినిధి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజాన్ మిశ్రా కు వినతి పత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ 341 ప్రకారం చెల్లదని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని, రిజర్వేషన్ 15 నుంచి 20 శాతం పెంచాలని, నిజమైన లబ్ధిదారులకు రిజర్వేషన్ అందాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజరపు సూరిబాబు, చిలుకూరి పేర్రాజు, తాటిపాక లోవరాజు, బద్ద నర్సింగరావు, బోడపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

తాసిల్దార్ పి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గొలుగొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ పీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన గొలుగొండలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు అనేది లేకుండా చేసేందుకే రాష్ట్ర కూటమీ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తద్వారా గ్రామాల్లో ఎటువంటి భూ సమస్యలు లేకుండా అవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకట చైన్లు మాజీ సర్పంచ్ పారే పల్లి నాగేశ్వరరావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేట్టుకుర్తి రమేష్ మాజీ సర్పంచ్ కొమరోలు చిట్టిబాబు మాజీ వైస్ సర్పంచ్ రాయపరెడ్డి రాము మండల తెలుగు ఉపాధ్యక్షులు గండేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ ఇంచార్జ్ గంపల చినరాజు ఆధ్వర్యంలో విశాఖపట్నం వచ్చిన ఏకసభ్య కమిషన్ ప్రతినిధి రాజీవ్ రంజాన్ మిశ్రాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముంజులూరి దుర్గాప్రసాద్, కుందూరు కుమారు, గంపల సుబ్బారావు, బొడ్డపాటి వీరస్వామి, కే. చంటిబాబు, జి.ఆనంద్, కొమ్ముకూరి కృష్ణ, పెదపూడి స్వామియ్య తదితరులు పాల్గొన్నారు.

జమాదులపాలెంలో అమ్మవారి విగ్రహానికి వెండి కిరీటం బహూకరించిన సాన బోయిన శ్రీను

విశాలాంధ్ర-కశింకోట: మండలంలోని జమాదులపాలెం గ్రామంలో వెలిసియున్న శ్రీ పరమటమ్మ అమ్మవారి విగ్రహానికి గ్రామానికి చెందిన సానబోయిన శ్రీను సుమారు 70000 వేల రూపాయలతో, అమ్మవారి విగ్రహానికి కిరీటం మంగళవారం పండగ సందర్భంగా బహుకరించారు.. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ, శ్రీ పరమట అమ్మవారి విగ్రహానికి వెండి కిరీటం బహుకరించాలని అనుకున్నాని , తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. అలాగే, పదమటమ్మ అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా జమాదులు పాలెం గ్రామంలో,నిర్వ హించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కూటమి నాయకులు , వైఎస్ఆర్సిపి నాయకులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. వీరిని ఉత్సవ కమిటీ వారు ఆహ్వానించి సత్కరించారు. అలాగే మంగళవారం రాత్రి పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

తప్పెడు గుళ్ళు ఆర్గనైజర్ రమణకు ఘన సత్కారం

విశాలాంధ్ర-కసింకోట: తప్పిడి గుళ్ళు కళాకారుల ఆర్గనైజర్ పల్లా రమణకు శ్రీ పదమటమ్మ మహోత్సవ కమిటీ సభ్యులు మంగళవారం రాత్రి ఘనంగా సత్కరించారు. కసింకోటకు చెందిన పల్లా రమణ తప్పెడు గుళ్ళు కళ కనుమరుగవుతున్న ఈ రోజుల్లో ఈ కళను ఎంతో ప్రోత్సహించడం లో, ఇటువంటి సందేహం లేదు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కసింకోటలో శ్రీ పదమటమ్మ పుట్టుక మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ మహోత్సవంలో జిల్లా స్థాయిలో తప్పెడు గుళ్ళు ఆటల పోటీలు నిర్వహిస్తారు. ఈ తప్పెడు గుళ్ళు కళాకారుల గరిడీలను సమీకరించి ఉత్సవంలో పాల్గొనే విధంగా పల్లా రమణ కృషి చేస్తాడు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన శ్రీ పదమటమ్మ నెల పండుగ సందర్భంగా కస్పా వీధిలో ఉత్సవ కమిటీ సభ్యులు సాలువ కప్పి, అమ్మవారి చిత్రపటాన్ని అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కూటమి నాయకులు , సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.